# ప్రేమ గండం

- శ్రీపాద విజయలక్ష్మి ప్రసాద్

"నిత్యా! బయల్దేరావా? లేదా? నువ్వింకో పావుగంటలో ఇక్కడ ఉండకపోతే చూడు" నిషాంత్ స్వరంలో విసుగు.

"వస్తున్నాను నిషాంత్. దార్లో వున్నాను. ఎంత ట్రాఫిక్ ఉందో నీకేం తెలుసు. నువ్వొచ్చే రూట్లో ఇంత ట్రాఫిక్ ఉండదు కాబట్టి ఎన్నయినా అంటావు."

అప్పటికి అరగంట నుండి సెల్‌ఫోన్లో గేమ్స్ ఆడుతూ, ఎఫ్ఎమ్‌లో పాటలు వింటూ మధ్యలో టైమ్ చూసుకుంటూ పార్కులో వున్న జంటల్ని, పిల్లల్ని గమనిస్తూ కాలక్షేపం చేస్తున్నాడు నిషాంత్. ఏడాదిగా ప్రేమిస్తున్నాడు నిత్యని. అతడో సాఫ్ట్‌వేర్ ఫర్మ్‌లో పని చేస్తున్నాడు.

నిత్య ఆఫీసు ప్రక్కనే అతను పని చేసే ఆఫీస్ ఉండేది. ఏదో షాపింగ్ మాల్‌లో అయిన చిన్న పరిచయం ప్రేమగా మారి పెళ్లి చేసుకోవాలనిపించేంత దగ్గర చేసింది వాళ్లని రెండేళ్లల్లో. అప్పుడే వచ్చిన నిత్యని చూసి ఆలోచనల నుండి తేరుకున్నాడు.

"నిత్యా! ఇంకెన్నాళ్లీ వెయిటింగ్? ఇక నావల్ల కాదు. ఎక్కడైనా ఏకాంతంలో కల్సుకుందామంటే, 'వాళ్లేమనుకుంటారో, వీళ్లేమనుకుంటారో' అంటావు. ఇలా నీ అందాన్ని చూస్తూ ఎన్నాళ్లు గుటకలు మింగుతూ గడపగలను? అయినా నాకర్థంకాక అడుగుతాను? నీ అభ్యంతరాలేమిటి మన పెళ్లికి? ఇద్దరం సంపాదించుకుంటున్నాం. ఎవరికి భయపడాలి? ఆలస్యం అమృతం విషం అంటారు. ఇలా ఆలస్యం అయి అయి ఏదో నాటికి మన ప్రేమ ఫట్‌మంటుందేమో అనిపిస్తోంది. నిత్యా! నీలాంటి చదువు, ఉద్యోగం, అందం, సంస్కారం అన్నీ వున్న అమ్మాయి నన్ను ప్రేమిస్తోందని ఎందరు ఈర్ష్య పడుతున్నారో తెలుసా?" కుసుమ కోమలమైన నిత్య చేతిని తన చేతిలోకి తీసుకుని చెంపకానించుకుని ఆ నునుపుదనాన్ని ఫీలవుతూ భావావేశంతో చెప్పుకుపోతున్నాడు నిషాంత్.

తమవంకే చూస్తూ, తమని దాటి నడిచి వెళ్తున్న మధ్య వయసు జంటని చూసి తన చేతిని సున్నితంగా విడిపించుకుని "సారీ నిషాంత్! నిన్ను బాధపెడుతున్నానని నాకు తెలుసు. నాన్న మనసు నొప్పించలేక, నీకే విధంగా సమాధానం చెప్పాలో తెలియక నాలో నేను మధనపడిపోతున్నాను. అమ్మ చదువుకోలేదు. చాలా అమాయకురాలు. అందుకని అన్నీ నాన్నే చూసుకుంటారు. చిన్నప్పటినుంచీ నాన్నకి తెలియకుండా ఏదీ చేయడం నాకు అలవాటులేదు. అలాంటిది ఈరోజు ఒక్కసారిగా 'నా జీవిత భాగస్వామిని నేనే ఎన్నుకున్నాను. మీ సలహా సంప్రదింపులతో నాకు పనిలేదు' అని నిక్కచ్చిగా ఎలా చెప్పగలను? నా పెళ్లి గురించి వాళ్లకెన్నో ఆశలు, ఆకాంక్షలు ఉన్నాయి. మా కుటుంబంలో ఇంటర్‌కాస్ట్ పెళ్లిళ్లు లేవు. అసలు ఇన్నాళ్ల నుండి నిన్ను ప్రేమిస్తున్న విషయం ఆయనతో చెప్పకుండా ఎలా దాచానో నాకే అర్థం కావడంలేదు" అంది నిత్య.

"ఏముంది? చెప్తే ఒప్పుకోరన్న అపనమ్మకం కావచ్చు" అన్నాడు నిషాంత్.

"ఒప్పుకోరన్న భయంకన్నా ఆయన బాధపడతారన్న భయమే ఎక్కువ నాకు. అయినా వాళ్ల ఆసరాతో ఇంతవాళ్లమై ఇవాళ రెక్కలొచ్చాయన్న ధీమాతో వాళ్లకి చెప్పకుండా పెళ్లి చేసుకుని 'తిడతారో, దీవిస్తారో మీ ఇష్టం' అనడం 'ఏరు దాటాక తెప్ప తగలెయ్యడం కాదూ" అంది నిత్య కొంచెం దిగులుగా.

"ఐతే ఏమంటావ్? మావాళ్లు సజెస్ట్ చేసిన అమ్మాయిని కాదన్నాక వాళ్లీ పెళ్లికి వప్పుకునే ప్రసక్తేలేదు. అయినా పెళ్లి మన జీవితానికి సంబంధించిన విషయం. పెద్దవాళ్ల ఇష్టాలకి తల వంచి ఎవర్నో అయిష్టంగా జీవితంలోకి ఆహ్వానించి అశాంతిని తెచ్చుకునేకంటే మనం ధైర్యంగా పెళ్లి చేసుకుని 'తిడతారో, దీవిస్తారో మీ ఇష్టం' అనడమే బెస్ట్. నీలాంటి పిరికి అమ్మాయికి ప్రేమ దోమ వేస్ట్. చదువు, మంచి ఉద్యోగం అన్నీ ఉండి కూడా నీ ప్రేమకీ, పెళ్లికీ పేరెంట్స్ అంగీకారం ఉండి తీరాలంటున్నావంటే ఏమనుకోవాలి? నీకే ధైర్యం ఉండి వుంటే ఈపాటికి పెళ్లి చేసేసుకుని శృంగార సామ్రాజ్యాన్ని రెండేళ్లు ఏలేసిన అనుభవం సంపాదించేసేవాళ్లం" నిత్య మొహం మీదనుంచి చూపులు కిందకి దించి చూస్తూ అన్నాడు.

అతడి చూపులు గ్రహించి చున్నీ సర్దుకుని "స్టుపిడ్ నిషాంత్! నీకంతా తమాషాగా ఉంది. నాకెంత టెన్షన్‌గా ఉందో తెల్సా?" అంది చిరుకోపంతో నిత్య.

"లేకపోతే ఏంటి నిత్యా? వాళ్లు ఒప్పుకోరని తెలిసీ మళ్లీ నిరుత్సాహం కొని తెచ్చుకోవడమెందుకు అంటాను. మనిద్దరి జీతాలతో మన జీవితాలు హాయిగా గడిచిపోతాయి. ఎందుకంత టెన్షన్ నీకు?" అన్నాడు నిషాంత్.

"లేదు నిషాంత్! మీవాళ్ల గురించే నా దిగులంతా. ఒక్కగానొక్క కొడుకువి కదా. ఒక మూడ్‌లో కాకుంటే ఒక మూడ్‌లోనైనా ఒప్పుకోక పోరు. మళ్లీ ప్రయత్నించు. నాకెందుకో వాళ్లకిష్టం లేకుండా మనం పెళ్లి చేసుకోవడమంటే ఏదో తప్పు చేస్తున్నట్లుంది నిషాంత్" రిక్వెస్టింగ్‌గా అంది నిత్య.

"మావాళ్లు అస్సలు ఒప్పుకోరు. అయినా నా పెళ్లి నా ఇష్టం. నా కాళ్లమీద నేను నిలబడగలను. మా నాన్న ఆస్తిలో వాటా ఇవ్వకపోయినా నాకేం పర్లేదు. నీ ప్రేమనీ, నిన్ను తప్ప దేన్నయినా వదులుకోవడానికి నేను సిద్ధమే" అప్పుడే వెలిగిన లైట్ కాంతిలో ప్రకాశిస్తున్న నిత్య ముఖాన్నే చూస్తూ నిషాంత్ అన్న మాటలు పన్నీటి జల్లులే అయ్యాయి నిత్యకి.

"థాంక్యూ నిషాంత్ థాంక్యూ వెరీమచ్. నాపట్ల నీకున్న ఈ ప్రేమే నన్ను కులమతాల పరిధులు సహితం దాటించి నీవే నా సర్వస్వం అనిపించేలా చేసింది. ఏమైనా మావాళ్లని నేను ఒప్పిస్తాను. నువ్వూ అందుకు ఓ ప్రయత్నం చేయి. అడగందే అమ్మయినా పెట్టదన్నారు" అంటూ లేచింది నిత్య.

***

నిత్య స్నానం చేసి వచ్చేసరికి తల్లి సరోజిని డైనింగ్ టేబుల్‌పై భోజనానికి అన్నీ సిద్ధం చేస్తోంది. పెద్ద కూతురు మాధురిది జాయింట్ ఫ్యామిలీ. బోలెడు బాధ్యతలు. ఉద్యోగం చేస్తూ ఇంట్లో అంద

రికీ తల్లో నాలుకలా వుంటూ చాలా కష్టపడుతోంది. 'నిత్యకన్నా ఏ బాదరాబందీ లేని సంబంధం చేయాలి' అనుకుంటూ వుంటుంది సరోజిని. తల వంచుకుని భోజనం చేస్తున్న నిత్యను ఉద్దేశించి "నిత్యా! రేపు ఆదివారం ఏ ప్రోగ్రాము లేవుగా నీకు? ఉన్నా సాయంత్రానికి మార్చుకో. ఎందుకంటే నీ ఫోటో, వివరాలు నెట్‌లో చూసి ఇష్టపడి నీకు తెలియకుండా నిన్ను మీ ఆఫీస్‌కే వచ్చి చూసాడట. ఆ అబ్బాయి డిజైన్ ఇంజనీర్. వాళ్ల వివరాలు అవీ బాగానే ఉన్నాయి. రేపు ప్రొద్దుటే ఆ అబ్బాయి ఫ్రెండు పెళ్లికి వస్తున్నాడుట. అట్నుంచి పదకొండింటికి మనింటికి వచ్చి నిన్ను కలసి మాట్లాడతానన్నాడు" అన్నాడు తినడం ఆపి తండ్రి రామ్మూర్తి. తనకి తెలియకుండా సీక్రెట్ ఏజెంట్‌లా ఆఫీస్‌కొచ్చి పెళ్లిచూపులు చూసిన వ్యక్తిమీద కోపం వచ్చింది నిత్యకి.




"అదేంటి నాన్నా! అలా సీక్రెట్‌గా నన్ను చూడకపోతే తను సో అండ్ సో అని చెప్పి నాతో మాట్లాడవచ్చుగా. ఈ డొంక తిరుగుడు దేనికి?" కోపాన్ని అణచిపెట్టుకుని అంది నిత్య.

"పోనీలే నిత్యా. ఇప్పుడేమయిందని? నువ్వు అతడికి నచ్చావు. రేపు మనింటికెలాగూ వస్తున్నాడు కదా. నీకు నచ్చితే అప్పుడు మాట్లాడుకుని ఖాయం చేసేసుకోవచ్చు" అంది నిత్య తల్లి.

★★★

రామ్మూర్తికి రాత్రి భోజనం తరువాత డాబా మీద ఓ అరగంట నడవడం అలవాటు. అతడి నడక పూర్తయ్యేసరికి అన్నీ సర్దుకుని సరోజిని కూడా వస్తుంది డాబామీదకి. ఓ అరగంట కబుర్లు చెప్పుకుని పదిగంటలకంతా క్రిందకి వస్తారు. అది వారి దినచర్యలో ఓ భాగం. ఉద్యోగరీత్యా విదేశాల్లో ఉన్న ఇద్దరు కొడుకుల గురించి, వాళ్ల మెయిల్స్ ద్వారా పంపే విశేషాల గురించి ముచ్చటించుకోవడం వారికి అలవాటు.



ఆరోజు రామ్మూర్తి వచ్చిన ఐదు నిముషాలకే తానూ వచ్చి "నాన్నా! మీతో కొంచెం మాట్లాడాలి" అంది గొంతు సవరించుకుని నిత్య.

రామ్మూర్తి నడక స్లో చేసి "చెప్పు నిత్యా" అన్నాడు.

"నేను నిషాంత్‌ని ప్రేమించాను. అతడు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. చాలా మంచి వాడు. ఏ దుర్గుణాలు లేవు. అన్నింటికన్నా ముందు నన్ను ప్రాణంలా ప్రేమిస్తు న్నాడు. కాకపోతే మన కులం కాదు. మీరు కట్నకానుకలు, లాంఛనాలు అన్నీ కలిపి నాకోసం ఓ మూడులక్షలు ఖర్చు చేయాలనుకుంటున్నారు. కాదూ కూడదనుకుంటే ఇంకో లక్షయినా అప్పు చేసి ఖర్చు పెడతారు. అదంతా నా సుఖం కోసమేగా. ఇరవై మూడేళ్ళు నన్ను పెంచి పెద్ద చేసి విద్యాబుద్ధులు చెప్పించి మంచి వ్యక్తిత్వంతో తీర్చిదిద్దిన మిమ్మల్ని ఈ విషయంలో హర్ట్ చేస్తున్నందుకు క్షమించండి నాన్నా".

నిత్య మాటల్ని శ్రద్ధగా ఆలకించిన రామ్మూర్తి "అతడి తల్లిదండ్రులు మీ పెళ్లికి సమ్మతించారా? అతడి కుటుంబ వివరాలేమిటి? రెండేళ్లుగా అతడు తెలుసంటున్నావు? ఎప్పుడూ అతడి గురించి నాకెందుకు చెప్పలేదు?"

"అతడికి ఇద్దరు సిస్టర్స్. పెళ్లిళ్లయిపోయాయిట. ఇక్కడే ఉంటారు. ఇతడొక్కడే కొడుకు. వాళ్ల వాళ్లు ఈ వివాహానికి ఒప్పుకోలేదు. కుల పట్టింపే కారణం కాదు. వాళ్ల బంధువుల సంబంధమేదో ఉందిట. అది ఇతడు కాదన్నాడని కొడుకుమీద కోపమయితే, దానికి కారణం నేనన్నది నామీద కోపానికి కారణమైంది. వాళ్ల నాన్న గవర్నమెంటు ఆఫీసులో క్లర్కు. తల్లి టీచర్. వాళ్లు కుదిర్చిన సంబంధం చేసుకుంటేనే కొడుక్కి తమమీద ప్రేమాభిమానాలు ఉన్నట్లు, లేకపోతే లేనట్లు మాట్లాడారట. అది తప్పు కాదా నాన్నా మీరు చెప్పండి"

"నేను ఓ తండ్రినే నిత్యా. పిల్లల్ని పెంచి, పెద్దచేసి వాళ్ల కాళ్లమీద వాళ్లు నిలబడేవరకు ఆసరా ఇచ్చి వాళ్లకు మంచి తోడు నీడా కల్పించేవరకూ తమ బాధ్యత తీరనట్టే భావిస్తారు కన్నవాళ్లు. వారి అవసరం తీరాక 'నా తోడు నేను చూసుకుంటాను, దానిలో మీ ప్రమేయం, మీ ఇష్టాఇష్టాలతో నాకు పనిలేదు' అని వారంటే బాధపడని తల్లిదండ్రులు ఎక్కడ ఉంటారు? అది వాళ్ల పెద్దరికాన్ని కించపరచినట్లు భావించడం తప్పుకాదు. నిత్యా! నీకన్నా వాళ్లెక్కువా నాకు? కాకపోతే ఒక్క విషయం. తమ ఒక్కగానొక్క కొడుకు తమను ఎదిరించడానికి కారణమైన నిన్ను వారు అభిమానించలేకపోవచ్చు. ఇక నా సంగతంటావా? నీ సుఖంకన్నా నాకేదీ ఎక్కువకాదు. వాళ్లవాళ్లు నిన్ను ద్వేషించడం అనేదే నేను భరించలేను. సాధ్యమైనంతవరకూ వాళ్ల అంగీకారంతోనే మీరు పెళ్లి చేసుకోవడానికి ప్రయత్నించండి. అలా జరగని పక్షంలో కొంతకాలం తరువాత వాళ్లు కొడుకుని క్షమించినా నిన్ను ఆదరించకపోవచ్చు. వాళ్ల దృష్టిలో నువ్వు తమ కొడుకుని తమకు కాకుండా చేసిన దుర్మార్గురాలివి అవుతావు. మెట్టినింట ఆడపిల్ల ఏ నిందలూ, నిష్ఠూరాలు లేకుండా వారి ఆదరాభిమానాలకు నోచుకోవాలన్న ఆశతోనే కన్నవాళ్లు ఏ కష్టమైనా పడి సర్వలాంఛనాలూ నెరవేర్చిగానీ కూతుర్ని అత్తవారింటికి పంపరు. నిత్యా! ఇంకో విషయం నువ్వు ఆలోచించాలి. మూడేళ్లుగా అతడు నిన్ను ప్రేమిస్తున్నా వాళ్లవాళ్లని నిన్నెందుకు పరిచయం చేయలేదు?"

తండ్రి మాటలకు నిత్య కొంచెం నొచ్చుకున్నా "అతడిమీద నాకు నమ్మకముంది నాన్నా. ప్రేమున్న చోట నమ్మకమూ ఉండాలంటారుగా?" అంది.

"నిజమే తల్లీ! కానీ రేపు పెళ్లయ్యాక అతడు నీ ఇంటికి రాడు. నువ్వే అతడింటికి వెళ్లాలి. వాళ్లతో కలసి బ్రతకాలి. అలాంటప్పుడు నువ్వు పెళ్లి చేసుకోబోయే ముందు వాళ్ల కుటుంబం గురించి తెల్సుకోవడమూ, వాళ్లని పరిచయం చేసుకుని మీ పెళ్లికి వాళ్ల అంగీకారం తీసుకోవడం అవసరమని నా అభిప్రాయం" సాలోచనగా అన్నాడు రామ్మూర్తి.

"పెళ్లికి వాళ్లు ఎలాగూ సుముఖంగా లేరని నిషాంత్ చెప్పాడుగా నాన్నా. ఇంకా తెల్సుకోవాల్సింది ఏముంది?" కొంచెం బాధగా అంది నిత్య.

"ఆ విముఖతకి కారణమేదో వుందని నా అనుమానం. వాళ్లు గొప్ప స్థితిపరులుకాదు. అతడా వాళ్లకి ఒక్కగానొక్క కొడుకు. ఒక్క కుల భేదం తప్ప మరే వంకా లేని నిన్ను వాళ్లు ఇష్టపడకపోవడానికి ఇంకో కారణమైనా ఉండొచ్చుగా. నిత్యా! పెళ్లి నూరేళ్ల పంట. అందుకే ఆ బంధంలోకి ఆచి తూచి అడుగేయాలి. పురుషుడు ఆ బంధాన్ని తెంచుకోగలిగినంత తేలిగ్గా స్త్రీ తెంచుకోలేదు. అందువల్ల నువ్వు కాస్త జాగ్రత్తగా అడుగేయాలని చెబుతున్నాను. నాన్న ఇంత చాదస్తంగా ఆలోచిస్తున్నాడేమిటా అనుకుంటే అనుకో. ఓ ఆడపిల్లకి తండ్రిగా నా భయాలు నావి"

తండ్రి మాటలు ఆమెను ఆలోచింపజేస్తున్నాయి. 'ఎందుకు నిషాంత్ ఈ రెండేళ్లల్లో ఒక్కసారన్నా వాళ్ల వాళ్లకి నన్ను పరిచయం చేయలేదు' అన్న ప్రశ్న మనసులో మొదలయింది. ఇంతలో నిత్యకి ఏదో గుర్తుకువచ్చింది.

"నాన్నా! రేపు మనింటికి ఆహ్వానించిన ఆ ఇంటర్నెట్ పెళ్లికొడుకు సాకేత్ మాటేమిటి? అసలతడు ఎలా ఉన్నా నేనెలాగూ మెచ్చను. ఇక పెళ్లిచూపులెందుకు నాన్నా? రావద్దని ఫోన్ చేస్తే పోలా?" అంది నిత్య. ఆమె మనసంతా డిస్ట


## నాలుగురోజులు ఆగిన గుండె

17 ఏళ్ల డేనియల్ వాకర్ తన స్కూల్లో పరుగుపందెంలో ఉండగా లాస్ట్ రౌండ్‌లో చటుక్కున కుప్పకూలిపోయాడు. ఎమర్జెన్సీలో ఆసుపత్రికి తరలిస్తే గుండె ఆగిపోయిందన్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా ఆ గుండె కదల్లేదు. గత్యంతరంలేక ఆఖరు ఆశగా బైపాస్ మెషీన్‌ను తగిలించి కృత్రిమంగా గుండెను కొట్టుకునేలా చేసారు. నాలుగురోజులు ఆగిపోయిన గుండె తనంతట తాను ఐదవరోజున కొట్టుకోవడం మొదలుపెట్టింది. అది నిజంగా ఒక మిరకిల్ అంటున్నారు డాక్టర్లు.

## అమెరికాకు చెంపపెట్టు

ప్రపంచంలో ఇప్పుడు అందర్నీ హడలగొడుతున్న పెద్ద సమస్య గ్లోబల్ వార్మింగ్. దీనికి ముఖ్యకారణం ప్రపంచవ్యాప్తంగా ఉధృతమైన పరిశ్రమలతో మనుషులు వాతావరణ కాలుష్యాన్ని చేయడం. దీనికి అనేక దేశాల్ని తప్పులెంచుతూ అందరికీ నీతులు చెప్పే అమెరికాలోనే ఎక్కువ పరిశ్రమలు ఉండడం, ఫలితంగా వాతావరణం ఎక్కువగా కాలుష్యమవడం సంభవిస్తోంది. దాన్ని నిరూపించటానికేనేమో ఫిబ్రవరి 14వ తేదీన తీవ్రమైన మంచు తుపాను వచ్చి అనేక నగరాలు మూడు అడుగుల మంచులో మునిగిపోయాయి. చివరికి గ్లోబల్ వార్మింగ్ మీద వాషింగ్టన్‌లో జరుగుతున్న అంతర్జాతీయ సమావేశాన్ని కూడా ఈ వాతావరణంవల్ల వాయిదా వేయాల్సి రావడం కొసమెరుపు.

-తటవర్తి



ర్బేడ్‌గా ఉంది.

"ఇప్పుడిలా సడెన్‌గా రావద్దని ఫోన్ చేస్తే వాళ్లకి అనవసరపు సందేహాలు కలుగుతాయి. రానివ్వు. జీవితంలో కలిగే ఎన్నో పరిచయాల్లో ఇదీ ఒకటను కుందాం'' అన్నాడు రామ్మూర్తి నింపాదిగా.

తన సందేహాలు, ముఖ్యంగా తన ప్రేమ వ్యవహారం తండ్రికి చెప్పుకోవడంతో మనసులోంచి పెద్ద భారం దించేసినట్లు రిలీఫ్‌గా ఫీలయింది నిత్య.

"నాన్నా! నీలాంటి తండ్రి వున్న నేనెంతో అదృష్టవంతురాల్ని'' అంది నిత్య తండ్రి వెనుకే మేడ మెట్లు దిగుతూ.

"నీ అదృష్టాన్ని కాపాడతానన్న నీ నమ్మకాన్ని నేనూ నిలబెట్టుకుంటాను నిత్యా. కన్నబిడ్డల నమ్మకాన్ని కన్నవాళ్లు ఎప్పుడూ వమ్ము చేయరు.''

***

అనుకున్న సమయానికి వచ్చాడు సాకేత్. నలుపైనా ఎత్తుగా, స్మార్ట్‌గా ఉన్నాడు. ముంబాయిలో ఇంజనీర్‌గా పని చేస్తున్నాడు. స్వంత ఊళ్లో తండ్రి వ్యవసాయం చూసుకుంటున్నాడు. ఇద్దరు బ్రదర్స్‌కి పెళ్లిళ్లయిపోయాయి.

శకుంతల జ్యూస్ ఇచ్చింది. అతడి జాబ్ గురించి, కుటుంబం గురించి మాట్లాడాడు. క్లుప్తంగా నిత్య గురించి అడిగాడు. అతడి మాటల్లోనూ, ప్రవర్తనలోనూ ఏదో విలక్షణత, హుందాతనం నిత్య దృష్టిని దాటిపోలేదు. రామ్మూర్తి పదినిముషాలు కూర్చుని బయటకెళ్లాడు.

ఓ అరగంట తరువాత "నిత్యా! మీరు నాకు నచ్చారు. నేను మీకు నచ్చితే మావాళ్లు వచ్చి చూస్తారు. నా ఇష్టమే వాళ్ల ఇష్టం. ఇది నా విజిటింగ్ కార్డు. త్వరలో మీ నిర్ణయం తెలపండి. బై''

అతడు వెళ్లాక నిత్య మనసులో ఏదో చెప్పలేని అలజడి. 'పాపం! ఇతడిని డిజప్పాయింట్ చేయాలి. అసలు ఇదంతా వద్దంటే నాన్న విన్నారు కాదు. సర్లే జీవితంలో ఏ సమయంలో ఏ వ్యక్తులు ఎందుకెలా తటస్థ పడతారో చెప్పలేం. అందులో ఇదీ ఒకటి' అనుకుంది నిత్య.

***

"నిత్యా! నువ్వు చేసింది నాకేం నచ్చలేదు. నా మాటల్లో నిజమెంతో స్వయంగా తెల్సుకోదల్చుకున్నావన్నమాట. సరే నువ్వే తెల్సుకున్నావో నేనడగను. నేను స్వార్థపరుడని నువ్వనుకున్నా సరే. నేను నా కోసం తప్ప ఇతరుల కోసం బ్రతకను. ఎవరికోసం నా సుఖాన్నీ, సమయాన్ని త్యాగం చేయలేను. నాకు నువ్వు కావాలి. నీ ప్రేమ కావాలి. దట్సాల్. ఈ విషయంలో నాకు ఎవరు అడ్డు వచ్చినా సహించను. ఆఖరికి కన్నవాళ్లయినా సరే'' కోపంగా అన్నాడు నిషాంత్. తొలిసారి అతడి ముఖంలో కనిపించిన క్రోధం, ఆవేశం నిత్యను భయపెట్టాయి. తమ కుటుంబం గురించి నిషాంత్ దాచిన నిజాలు ఆమెను వేదనకి గురి చేసాయి.

"నిషాంత్! ఒక్కమాట అడుగుతాను నిజం చెప్పు. నీ పెళ్లి గురించి అలాంటి ఆబ్లిగేషన్ ఉందని నాకెందుకు చెప్పలేదు?''

"మావాళ్ల స్వార్థానికి నా ప్రేమని బలి చేసుకోడం ఇష్టంలేక '' స్థిరంగా అన్నాడతడు.

"మన ప్రేమ, పెళ్లి మీ చెల్లెలు జీవితానికి శాపాలవుతాయని తెల్సీ సాధించాలనుకోడం స్వార్థంకాదూ! నావల్ల తెలిసీ తెలియక కూడా ఎవరికీ ఏ అపకారమూ జరగడం నేను భరించలేను. అలాంటిది నిన్ను పెళ్లి చేసుకుంటే ఏకంగా మీ చెల్లెలు అరుణ కాపురమే కూలిపోతుందని తెల్సీ ఎలా పెళ్లి చేసుకోగలం? యాక్సిడెంట్‌లో కాలు పోగొట్టుకుని అవిటిదైన మీ చెల్లెలిని అతడు పెళ్లి చేసుకోవాలంటే చదువులేని అతడి చెల్లెలు కామేశ్వరిని నువ్వు పెళ్లి చేసుకోవాలన్న ఒప్పందాన్ని మరచిపోయావా? చదువు, ఉద్యోగం, అందం అన్నీ ఉన్న నన్ను చూసి ఆ ఒప్పందాన్ని విస్మరించావు. నువ్విప్పుడు మాట తప్పడంవల్ల మీ చెల్లెలు అరుణని మీ బావ వదిలేస్తానంటున్నాడు. అవునా?'' నిత్య మాటల్లోని నిజాల్ని, ఆమె స్వరంలోని తీవ్రతని గ్రహించి అన్నాడు నిషాంత్.

"ఇన్ని తెల్సుకున్నదానివి వాళ్ల మొహాన డబ్బు కొట్టి ఆ ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలనుకున్నాననీ, మా బావ చెల్లెలు నేనే కావాలని పట్టుబట్టడంతో వాళ్లు ఇలాంటి బెదిరింపులకి దిగాడనీ కూడా తెల్సుకుని ఉండాలే'' కొంచెం వెటకారంగా అన్నాడు నిషాంత్.


"అన్నీ తెలుసుకునే అడుగుతున్నాను. ఇలాంటి నేపథ్యంలో నన్నెందుకు ప్రేమించావు? పెళ్లి చేసుకోవాలనుకుంటున్నావు? ఈ పెళ్లివల్ల నువ్వు కృతఘ్నుడిగానూ, నేను అరుణ కాపురం కూల్చివేసిన దుర్మార్గురాలిగానూ మిగిలిపోతామని ఊహించలేకపోయావా నిషాంత్?''

"నీ కోసం నిత్యా...నీకోసం దేన్నయినా వదిలేయాలనుకున్నాను. అమ్మ హార్ట్ ఆపరేషన్, నా చదువు, ఆర్థిక ఇబ్బందులు మా అవసరాల్ని కనిపెట్టి వాళ్లు ఈ ఆబ్లిగేషన్‌లో నన్ను ఇరికించారు. వాళ్లు మాకు ఆలోచించుకునే



## సదాస్మరామి

మాధవన్‌తో కలిసి ఇంతకుముందు నటించిన చిత్రం 'ప్రియసఖి'తర్వాత తాజాగా 'అది ఒక ఇదిలే' చిత్రంలో నటిస్తోంది సదా. రోజురోజుకీ అందంగా మారిపోతున్న ఈభామ ఇప్పుడు ఈ చిత్రంతో తెలుగులో మరిన్ని అవకాశాలకు వేదిక కావాలని భావిస్తోంది. అన్నట్టు ఈ చిత్రం రాంగోపాల్‌వర్మ ఇండస్ట్రీనుంచి జనంముందుకి రాబోతోంది. చిత్రంలో ఈమెతో పాటూ శిల్పాశెట్టి సోదరి షమితా నటిస్తోంది.




వ్యవధి కూడా ఇవ్వలేదు. నాన్న వత్తిడి చేసాడు. ఎటూ చెప్పలేక అప్పట్లో తల వంచాను'' కొంచెం బాధని స్వరంలో మిళితం చేసి అన్నాడు నిషాంత్.

★★★


"నాన్నా! ఇదీ జరిగింది. ఇప్పుడు చెప్పు. నిషాంత్ ప్రేమలో నిజాయితీ ఉందా? లేదా? ఎల్లుండి శ్రీరామనవమి రోజు గుడిలో పెళ్లి చేసుకుందామంటున్నాడు'' రామ్మూర్తి రెండు నిముషాలు కళ్లు మూసుకుని అన్నాడు.

"నిత్యా! ఒక్క మాట శ్రద్ధగా ఆలోచించు. ఏ వ్యక్తికైనా జన్మనీ, జీవితాన్నీ ఇచ్చిన కన్నవాళ్ల తరువాతే ఏ సంబంధ బాంధవ్యాలైనా. రెండేళ్లనాడు పరిచయమైన నీకోసం అయినవాళ్లతో బంధాన్నే తెంచేసుకుంటాననడం, నీపట్ల అతడి ప్రేమకు నిదర్శనంగా నీకు తోచవచ్చు. అష్టకష్టాలు పడి తనని చదివించి, ఇంతవాడిని చేసిన కన్నవాళ్లనే నీకోసం వదిలేసుకుంటానంటున్న అతడు రేపు నీతో ఏదైనా అభిప్రాయభేదం వచ్చినప్పుడు నిన్ను మాత్రం కాదనడన్న నమ్మకం ఏముంది? నిన్ను కాదన్నారని కన్నవాళ్లనే అతడు కాదంటున్నాడు. రేపు దాంపత్యమన్నాక ఎంతో కొంత అభిప్రాయభేదాలు రాక తప్పవు. తన స్వార్థం కోసం దేన్నయినా వదిలేయగల అతడి నైజం నన్నీ విధంగా ఆలోచించజేస్తోంది.''



## గురుభక్తి

ఏవో రెండుమూడు చిత్రాలకే డైనమిక్ దర్శకుడిగా పేరు తెచ్చుకుని ఈమధ్య కాలంలో కాస్త సైలెంట్‌గా ఉండి 'లక్ష్మీ కళ్యాణం' చిత్రం ద్వారా సక్సెస్‌ని సాధించిన తేజ అంటే తనకెంతో గౌరవం అంటోంది ఆ చిత్రంలోని హీరోయిన్ కాజల్. ఆయన కమిట్‌మెంట్ నాకు ఎంతో బాగా నచ్చింది. టాలెంట్‌ని జనం ముందుకి ఎలా తీసుకురావాలో ఆయనకి బాగా తెలుసు. ఆయన చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులకి పరిచయం కావడం నా అదృష్టం అంటూ కాజల్ తన గురుభక్తిని చాటుకుంటోంది.




తండ్రి మాటలు నిత్యను ఆలోచింపజేస్తున్నాయి. అదివరకు లేని భయాలు, అనుమానాలు ఆమె మనసులో చోటు చేసుకుంటున్నాయి. రాత్రంతా ఆలోచిస్తూనే వుంది. ఆమె మనసులో మెదిలిన ఆ ఆలోచన ఆమెను అలజడికి గురి చేసింది. అతడి అంతరంగాన్ని తెల్సుకోవడానికి ట్రిక్ ప్లే చేయక తప్పదు. నాన్న అన్నట్లు పెళ్లంటే నూరేళ్లపంట' అనుకుంది నిత్య.

★★★

"నిషాంత్! పెళ్లయ్యాక నేను ఉద్యోగం మానేస్తాను'' అంది నిత్య అతడి ముఖంలోని భావాలను గమనిస్తూ.

పక్కలో బాంబు పడ్డట్లు ఉలిక్కిపడ్డాడు నిషాంత్.

"నిత్యా! నీకేమైనా పిచ్చా? పదివేలు సంపాదించి పెట్టే ఉద్యోగం వదిలేసుకుంటావా?'' జోకేస్తున్నావా?''

"జోక్ కాదు నిజమే. ఇంటా బయటా యంత్రంలా పని చేస్తున్న అక్కని చూసి నేనీ నిర్ణయానికి వచ్చాను. జీవన మాధుర్యాన్ని మర్చిపోయి డబ్బు సంపాదించే యంత్రంలా పని చేయడం నాకిష్టంలేదు'' స్థిరంగా అంది నిత్య.

"డోన్ట్ బి సిల్లీ నిత్యా! మీ అక్క పరిస్థితులు వేరు. అయినా నువ్వు ఉద్యోగం మానడం నాకిష్టంలేదు. ఒక్కళ్ల జీతంతో లగ్జరీగా బ్రతకలేం. సాదాసీదా బ్రతుకు నాకిష్టంలేదు.''

"అయితే పెళ్లయ్యాక నేను జాబ్ చేయనంటే నన్ను పెళ్లి చేసుకోవా? అయినా ఉద్యోగం చూసి నన్ను ప్రేమించావా?'' నిష్టూరంగా అంది నిత్య.

"నిన్నూ, నీ ఉద్యోగాన్నీ రెండిటినీ కావాలనుకుంటున్నాను.''

"అలా కుదరదు. పెళ్లయ్యాక నేను జాబ్ చేయనుగాక చేయను. ఎంచక్కా నీతో లైఫ్ ఎంజాయ్ చేస్తాను. టైమంతా నీకోసమే స్పెండ్ చేస్తాను'' ముఖంలో మారుతున్న భావాలతో అతడు కొత్తగా కనిపిస్తున్నాడు నిత్యకి.

"నిత్యా! ఉద్యోగం, చదువులేని కారణంగానే మా చెల్లి ఆడబడుచును నేను ఇష్టపడలేకపోతున్నాను. నిన్ను ఇష్టపడడం వెనుక నీ జాబ్ కూడా ఒక కారణం కావచ్చు. కానీ అది మాత్రమే అనలేను'' పాము చావకుండా, కర్ర విరక్కుండా అన్నట్లు ఉన్న అతడి మాటలు ఆమెకు చురుక్కుమనిపించాయి.

★★★

అటు తరువాత పదిరోజుల వరకూ అతడినుండి ఫోన్ రాలేదు. ఆమె చేసినా అతడి సెల్ స్విచ్‌డ్ ఆఫ్ అన్న సమాధానం వస్తోంది.

నెల తరువాత ఆమెకి తెలిసింది అతడు ట్రాన్స్‌ఫర్ చేయించుకుని వెళ్లిపోయాడని. తన ప్రేమ విఫలమైందన్న బాధకన్నా అతడి నిజస్వరూపం పెళ్లికి ముందే తెల్సుకుని అతడి ప్రేమ గండం నుంచి బయటపడ్డానన్న రిలీఫ్ ఎక్కువ కలిగింది నిత్యకి.

"థాంక్యూ నాన్నా! అతడి ప్రేమ మైకంలో ఉన్న నాకు అసలు అతడేమిటో, అతడి నిజ స్వరూపం ఏమిటో తెల్సుకునేలా చేసారు'' కృతజ్ఞతాపూర్వకంగా అంది నిత్య.

"నామీద నమ్మకముంచి పెళ్లికి ముందే మీ ప్రేమ గురించి నాకు చెప్పావు కనుక నా సలహా నీకు ఇవ్వగలిగాను. అలాకాక అతడి మాటనే మన్నించి పెళ్లయ్యాక నా ఆశీస్సులు అడిగితే ఏం చేయగలిగేవాడిని చెప్పు? కన్నవాళ్ల కనుసన్నల్లో మెలిగే పిల్లల జీవితాలెప్పుడూ గాడి తప్పవు తల్లీ'' అన్నాడు రామ్మూర్తి నిత్య తలని ప్రేమగా నిమురుతూ. "రేపు సాకేత్‌కి ఫోన్ చెయ్యనా?'' అనడిగాడు కాస్సేపాగి.

సరేనన్నట్లు తలూపింది నిత్య.

★